:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు – తేది : 19.03.2022 ::

:: గానం : 'పద్మ విభూషణ్' శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం ::

**01.** పల్లవి : అదె చూడు తిరు వేంకటాద్రి నాలుగు యుగము । లందు వెలుగొందీ ప్రభ మీరఁగానూ ॥
అదె చూడు తిరు వేంకటాద్రి నాలుగు యుగము । లందు వెలుగొందీ ప్రభ మీరఁగానూ ॥
॥ అదెచూడు ॥

**02.** చరణం : తగ నూటఇరువై యెనిమిది తిరుపతుల గల । స్థానికులును చక్రవర్తి పీఠకములును ।
అగణితంబైన దేశాంత్రుల మఠంబులును । అధికమై చెలువొందఁగాను ॥
మిగుల నున్నతములగు మేడలును మాడుగులు । మితిలేని దివ్య తాపసులున్న గృహములును ।
వొగి నొరగుఁ బెరుమాళ్ళ వునికి పట్టయివెలయు । దిగువ తిరుపతి గడవఁగానూ ॥
॥ అదెచూడు ॥

**03.** చరణం : పొదలి అరయోజనము పొడవుననుఁ బొలుపొంది । పదినొండు యోజనంబుల పరపుననుఁ బరగి ।
చెదరకే వంక చూచిన మహాభూజములు । సింహశార్దూలములును ॥
కదిసి సురవరలు కిన్నరులు కింపురుషులును । గరుడ గంధర్వ యక్షులును విద్యాధరులు ।
విదితమై విహరించు విశ్రాంతదేశముల । వేడుకలు దైవారగానూ ॥
॥ అదెచూడు ॥

**04.** చరణం : యెక్కువల కెక్కువై యెసఁగి వెలసిన పెద్ద । యెక్కుడతిశయముగా నెక్కినంతటిమీఁద ।
అక్కజంబైన పల్లవరాయని మటము అలయేట్లపేడ గడవ ।
చక్కనేఁగుచు నవ్వచరిఁ గడచి హరిఁ దలఁచి । మ్రొక్కుచును మోకాళ్ళముడుగు గడచిన మీఁద ।
అక్కడక్కడ వేంకటాద్రీశు సంపదలు అంతంతఁ గానరాఁగానూ ॥
॥ అదెచూడు ॥

**05.** చరణం : బుగులుకొను పరిమళంబుల పూవుఁదోఁటలును । పొందైన నానావిధంబుల వనంబులును ।
నిగిడి కిక్కిరిసి పండిన మహావృక్షముల । నీడలను నిలిచి నిలిచి ।
గగనంబు దాఁకి శృంగార రసభరితమై । కనకమయమైన గోపురములనుఁ జెలువొంది ।
జగతీధరుని దివ్యసంపదలు గల నగరు । సరగుననుఁ గానరాఁగానూ ॥
॥ అదెచూడు ॥

**06.** చరణం : ప్రాకటంబైన పాప వినాశనములోని । భరితమగు దురితములు పగిలి పారుచునుండ ।
ఆకాశగంగ తోయములు సోఁకిన భవము । లంతంత వీఁడి పారఁగనూ ।
ఈకడనుఁ కోనేట యతులుఁ బాశుపతుల్ మునులెన్న నగ్గలమైవున్న వైష్ణవులలో ।
యేకమై తిరు వేంకటాద్రీశుఁడాదరిని యేప్రొద్దు విహరించఁగానూ ॥
॥ అదెచూడు ॥

\- - -